



# చెయ్యిను తెలింది

రైలు ఆగింది.

మూడో తరగతి పెట్టెలోంచి సాధారణ దుస్తులతో, కర్ర సహాయంతో, లావుపాటి కళ్లద్దాలతో రావు దిగాడు.

స్టేషను పరికించి చూశాడు.

'అబ్బో చాలా మారిపోయింది.' మనస్సులో అనుకున్నాడు.

టికెట్‌ని కలెక్టర్ కిచ్చి బయట నిలబడ్డాడు.

రిక్షావాళ్లు చుట్టుముట్టారు.

రిక్షాలో కూర్చున్న ముసలాడు దీనంగా రావు వైపు చూశాడు.

యాంత్రికంగా రావు వేలు ముసలాడి రిక్షావైపు ఊపాడు.

"ఎక్కడికండి, బాబయ్యా?" అడిగాడు.

"చెప్తాను, పోనీయ్." రావు అన్నాడు.

నెమ్మదిగా వేగాన్ని పుంజుకుంది రిక్షా.

రావు పుట్టింది, పెరిగింది ఇక్కడే. ఊరికీ, రావుకీ అవినాభావ సంబంధం ఉంది. వాతావరణం మొదలైన విశేషాలు రావుకి బాగా తెలుసు. మంచి గాలి. మనస్సు, మనుష్యులు. ఏ విషయానికైనా ఆత్రత ప్రకటించే వ్యక్తులు.

ఆప్యాయత, విండైన వ్యాదయంతో ప్రకటించే ఆప్యాయత ఈ ఊరి ప్రజల సొత్తు.

సాహిత్యమంటే చెవి కోసుకుంటారు. నాటకాలంటే అమిత ప్రాణం. రాజకీయం ఆరో ప్రాణం. చిన్న సైజు ఎలెక్షన్స్ నుంచి మంత్రుల వరకు రాజకీయం ఉపయోగించటంలో పెద్ద హస్తాలు

రిక్షా మలుపు తిరిగింది.

"ఈ పక్కన ఆపు."

నెమ్మదిగా రావు దిగాడు.

అడుగులో అడుగు వేస్తూ చలపతి ఇంటిని సమీపించాడు రావు.

"చలపతీ! ఒరే. . ." గట్టిగా తలుపు తట్టాడు. తలుపు తెరుచుకుంది.

గించాడు. ఆ రోజుల్లో టీమ్ను గెలవాలంటే ఎవ్వరికీ దమ్ము లుండేవి కాదు. ఒక ఊర్లోనే స్థిరపడి పోవాలనుకున్నారు. కాని, అలా జరగనివ్వలేదు పొట్ట.

రిక్షా నెమ్మదిగా ముందుకు పోతూంది.

ఆలోచనలు గజిబిజిగా మనస్సును తినేయసాగాయి.

ఎందరినో కలవాలని ఆత్రతగా వచ్చాడు. అదిలోనే హంసపాదు. ఏమవుతుందో?

రిక్షా ఒక్కసారి ఆగింది.

"ఏమైందిరా?" ఆత్రతగా అడిగాడు రావు.


# మూర్తి, మూర్తి

తారతమ్యం లేకుండా నాటకాలు ఆడటంలో పెద్ద క్రెడిట్ పొందేవారు.

ఇప్పుడు నాటకాలు వేస్తున్న సూచనలు లేవు. నాటకరంగం కుంటుబడినప్పుడు కళాకారులు రెక్కలు వచ్చిన పక్షులలా ఎగిరిపోయారు. రావు నాటకంలో హీరో పాత్రలు కాకపోయినా నాటకాల్లో కురువృద్ధుల ముందు నటించేవాడు. స్వర్గస్థులైన వారు కొందరైతే, ఆచూకీ తెలియని వారు మరికొందరు. నాటకాల్లో తార అనే ఒమ్మాయి నటించేది. గొప్పగా నటించేది.

"అవునోయ్... బాల్యం, యౌవనం ... అంతా ఇక్కడే. ఆ రోజులు తప్పుకుంటూ పోతూంటే ఈ రోజులు గోతుల్ని పూడుస్తున్నాయి.

పుట్టిన చోటే ఉందామనుకున్నాను. కాని, పొట్ట అనేది ఉండనివ్వక ఊర్లు తిప్పింది. పెద్దబ్బాయి కిక్కడ ఆఫీసర్‌గా ట్రాన్స్‌ఫర్ అయింది. వాడికంటే ముందు వచ్చాను. స్నేహితుల్ని కలుసుకుని శేషజీవితం హాయిగా గడపడానికి వచ్చాను. ఇంక రోజూ మనం కలుసుకుందాం, హాపీగా లైఫ్‌ని గడుపుదాం— అని చెప్పడానికే వచ్చాను. ముఖ్యమైన వ్యక్తుల్లో ఒకడు కనిపించలేదు. మిగతా వారి కోసం వెతుకుతున్నాను."



వాడలు కోరలు
ఫోటో—ఎస్. ఆర్. మూర్తి (హైదరాబాదు)

ఓ అమ్మాయి వచ్చి, "ఎవరు కావాలండీ?" అంది.

"చలపతి. . ." రావు అన్నాడు.

"ఆయన ఇప్పు డిక్కడ లేరు. ఇల్లు అమ్మేసి సంవత్సరం దాటింది." సమాధానం చెప్పింది.

"ఎక్కడ ఉంటున్నాడు?"

"తెలియదు."

"వస్తానమ్మా!" రిక్షా కేసి వడివడిగా నడిచాడు రావు.

చలపతి . . . మంచి ఆత్మీయుడు. స్నేహానికి ప్రాణం ఇచ్చేవాడు. ఫుట్‌బాల్ ఆటలో కెప్టెన్‌గా ఉండేవాడు. ఎన్నో ప్రైజులు. విన్నర్‌గా పేరు ప్రఖ్యాతులు

"తెలియను పడిందయ్యా." సమాధానం వచ్చింది.

రావు ఒక్కసారి ఉలిక్కి పడ్డాడు. నెమ్మదిగా రిక్షా ముందుకు పోగింది.

"అది టౌన్‌హాలు కదుటోయ్?"

"అవునయ్యా!"

శిథిలావస్థలో లేదు కాని, ఘోరంగా, కళావిహీనంగా ఉంది. ఆ రోజుల్లో పేరు గాంచిన మహామహు లెందరో అక్కడ గొప్ప గొప్ప నాటకాలు ప్రదర్శించేవారు. కళాకారులకు సన్మానాలు జరిగాయి. అదే సమయంలో సంతాపాలు జరుగుతూ ఉండేవి. పేరు తెచ్చుకున్నవారు, తెచ్చుకోవలసిన వారు ప్రతివారు — చిన్నా పెద్దా

జీవితంలో నటన నేర్చుకుంది. రావుతో స్నేహంగానూ ఉండేది. తరవాత సినిమా పిచ్చిలో' పడి నాటకాలు మానేసింది. ఇప్పు డెక్క డుందో?

పాత జ్ఞాపకాలు స్మృతిలోకి రాగానే కళ్ళు వెంటనే చెమర్చాయి.

రిక్షా స్క్వేర్‌ను సమీపించింది.

'అబ్బా, ఎంత చక్కగా ఉంది! ఈ స్క్వేర్ పాత రోజులకంటే మరింత అందాన్ని తెచ్చి పెట్టుకుంది.'

(ఒక్కసారి కౌగిలించుకుందామనుకున్నాడు. కాని, సభ్యత అడ్డు వచ్చి మానుకున్నాడు.)

"ఈ ఊరే నేంటి, బాబయ్యా?"

రిక్షావాడు 'ఊఁ' కొట్టడం ఆపి, "మీ రెక్కడ ఉండేవారు?" అని అడిగాడు.

"కాలవ పక్కన దియ్యాలమేడ ఉండేది. దాని పక్క ఇల్లు..."

"అంటే, సూర్యనారాయణగా రబ్బాయన్న మాట. ఈ రోజ ఎంత సుదినం! మిమ్మల్ని గుర్తు పట్టలేదు. ఎప్పుడో చూశాను. అయినా, జ్ఞాపకశక్తి..."

రావులో ఆశ్చర్యం తొంగి చూసింది. వెంటనే ఆశ్చర్యంగా అడిగాడు: "నువ్వు?"

"నేను మీ ఇంట్లో పనిచేసే నర్సమ్మగా రబ్బాయిని, రావుగారు బాబుగారి బండి."

"నువ్వటోయ్! ఏమి టీ బ్రతుకు... మిలిటరీ కెళ్లావుగా?"

"అదో పెద్ద గాథ. మిలిటరీ కెళ్లిన వాణ్ణి బుద్ధిగా ఉండక పారిపోయాను. ఖాళీగా పనిచేశాను. కాఫీ హోటల్లో కప్పులు కడిగాను. చివరికి రిక్షావాలాగా స్థిరపడ్డాను." ఒకే ఊపున చెప్పాడు.

"పెళ్లి…"

"అయిందండీ… పెద్దబ్బాయి జెయిల్లో ఉన్నాడు. అమ్మాయి లేచి పోయింది. ఆడది మంచంలో ఉంది…"

'షిట్.'

రావు టాపిక్ మార్చాడు. "అది జమీందారుగారి భవనం కదూ?"

"అవునండి. పెద్దయ్యగారు పోయారు. చిన్న జమీందారు శేఖర్ బాబుగారికి ఈ పల్లె నచ్చక పట్నంలో స్థిరపడ్డారు."

శేఖర్ పెద్ద చిన్నవాడు. ప్రచారానికి పార్టీ అని, కక్షగా తిరిగేవాడు. ఏ పని చేసినా డబ్బుతో పోక, వాక్కువాడు తెల్ల డి. స్వాతంత్ర్య సమరంలో తెల్లవారిని ఎదిరించాడు. జైలు కెళ్లలేదు (పలుకు బడితో).

పూర్వం ఈ ప్రాంతం అడవిలా ఉండేది. ఇప్పుడు దక్కడ భవంతులు లేచాయి. ఈ ప్రాంతం అంతా కొత్త పెళ్లికూతురిలా పిండుగా, పొందగా ఉంది. స్వగతంగా అనుకున్నాడు రావు.

రిక్షా మెల్లిగా సాగుతూంది.

"నీకు తార తెలుసుకదూ?"

"ఆమె ఇక్కడే ఉంటోంది. సినిమాల్లో ప్రవేశించింది. తరవాత ఇక్కడే ఉంది."

"వాళ్లింటికి పోనివ్వు."

"ఆయన్నైవు వెళ్లాలండీ…"

"సరే! సీతాపతి ఇంటి దగ్గరకు పోని."


"అయనండీ— మీ స్నేహమూర్తి దాకా వా రిక్షాలో తిరిగారండి. వాళ్ల దాదా అమ్మేశారు. పెద్దబ్బాయిగారికి కలెక్టరాఫీసులో పని. కాని, ఆయన రాత బాగులేదండి. పక్షవాతం వచ్చి మంచంలో ఉన్నాడండి. పెద్దకాలం కదండి."

"ఒరే నీ ఇల్లు బంగారం కానూ. అప్పుడే పెద్దవాణ్ణయినట్టు మాట్లాడుతున్నావే! ఇంకా ఆదే రోజులు మనస్సుకి రావటం లేదు. ఆకతాయి వేషాలు వేసి ఈ రోడ్లన్నీ తెగ తిరిగేవాళ్ళం. అట్లాంటిది…"

నిజమే. తరం వెళ్లిపోతూంది. తనువు రాలిపోడానికి సిద్ధమవుతూంది. అప్పుడే జన్మ అర్థమై పోతూంది.

హైస్కూల్ని రిక్షా దాటింది.

పాతది స్థానే బిల్డింగ్ లేచింది. కాని, గ్రౌండ్‌లో చెట్లు నరకలేదు.



పిల్లి సంసారం

ఫోటో — డి. జనార్ధన్‌రాజు (మహబూబ్‌నగర్)

ఆ వృక్షాలకి చరిత్ర తెలుసు. ఎందరో వస్తారు. ఎందరో వెళ్లిపోతారు, కొత్త నీరు వచ్చి పాత నీరును తోసేసినట్లుగా. చెట్లకి మాత్రం చరిత్ర తెలుసు. కాని, అవి చెప్పలేవు. వాటికి ప్రాణం ఉంది. నోరు లేదు. ప్రతి సంవత్సరం ఎందరినో చూస్తాయి—వెనకటివి, జరుగుతున్నవి, జరగబోయేవి… అన్నీ చూడటానికే వాటిని భగవంతుడు సృష్టించాడేమో? అవీ కొంత కాలానికి రాలిపోతాయి.

దుమ్ము లేపుకుంటూ చిన్న కారు రయ్యమని పోయింది.

కళ్లని కండువాతో తుడుచుకున్నాడు రావు.

"ఆ కారులో వెళుతున్నది రంగారావు గారండీ!" రిక్షావాడు చెప్పాడు.

"ఇంకేం?"

"చెయిర్మన్‌గారి పెద్దబ్బాయి. కాబోయే మినిస్టరండీ!"

"అట్లాగా?"

"కారు హోటలు పక్కనే ఉన్నట్లుందండి. కాస్సేపు ఆపు."

"ఒరే, రంగా! విన్నేరా!" రావు కేకేశాడు.

రంగారావు పైకి, కిందికి ఒకసారి చూశాడు.

"నేనురా! రావును. మనిద్దరం ఒక్క బెంచీ మీద కూర్చునేవాళ్ళం, బడి ఎగ్గొట్టి కాలువగట్లకి షికారు కెళ్లేవాళ్ళం…"

"ఐ సీ!" రంగారావు ఠరఫ్ ఠంగా అన్నాడు.

'హౌ ఎ పిటీ! ఎంతో సంతోషంగా కాలం గడుపుదామనుకున్నాను.

'ఆకలి బదులు విరాళ బలంగా స్థానం సంపాదించింది. వాడు గుర్తు పట్టాడు. పట్టవలసిన అవసరం లేదు. పై పదవుల కోసం పైనే చూపులుంటాయి. వాళ్ల చూపులు కింద ఉండవు. ఒకవేళ గుర్తు పట్టినా పట్టనట్టే నటిస్తారు, ఏమైనా సహాయం అడుగుతారేమో నన్న ఉద్దేశ్యంతో', రావు రిక్షాలో కూర్చుంటూ, "స్టేషన్‌కి పోనియ్యి… ఎవ్వరినీ చూడను" అన్నాడు.

'ఒకడు ఊరు వదిలి పెట్టాడు. మరొకడు మంచంలో ఉన్నాడు. మూడో వ్యక్తి గుర్తు పట్టినా పట్టనట్లు నటించాడు.'

రిక్షా రాఘవులు చెప్పిన మాట చెప్పకుండా చెప్తున్నాడు. చెవులు మాటల్ని విన్నా, మనస్సుకి మాత్రం మాటలు చేరటం లేదు. ఆలోచనలతో కాలం తెలియటం లేదు. రిక్షా ఆగింది

పరాగ్గా చూశాడు రావు.

చెయిన్ సరిచేస్తూ రాఘవులు.

'చెయిన్‌కి, తన జీవితానికి సంబంధం ఉందా? అదీ పాతబడింది.'

రావు మనస్సులో అనుకున్నాడు.

రిక్షా పాకముందు ఆగింది.

"ఇక్కడ ఆపావేమిటి?" రావు అడిగాడు.

"తార ఇక్కడే ఉంటదండి."

"కనుక్కో."

రాఘవులు వెళ్లిన వెంటనే వచ్చాడు.

"హాస్పిటల్లో ఉందండీ. ఒంట్లో బాగుండటం లేదు. పోనిమ్మంటారా?"

"సరే."

హాస్పిటల్‌లో ఎంక్వయిర్ చేసి బెడ్ దగ్గరకు వెళితే శూన్యమైన మంచం కనిపించింది రావుకి.

'గంట క్రితమే పోయిం' దన్న మాటలు చెవుల్లో వినిపించసాగాయి.

అన్యమనస్కుడై రావు దిగాలుతో రిక్షా ఎక్కలేక ఎక్కి స్టేషన్ వైపు చూడసాగాడు.

"చెయిన్ తెగిందండీ. ముందుకు పోదు."

రావు జేబులోంచి పది రూపాయలు తీసి రాఘవులికి ఇచ్చాడు.

"రాఘవులూ, మాట్లాడకు. నీ కష్టాని క్కాదు. మందులు కొనుక్కెళ్లు. ఎంతో ఆశతో వచ్చాను. ఆశలన్నీ అడియాస లయ్యాయి. ఈ ప్రయాణంలో ఎవ్వరికి వారే. ఎవ్వరూ మనతో రారు" అంటూ శూన్యంలోకి చూశాడు రావు.

రైలు కూత వేస్తూ గమ్యాన్ని చేరుకోవడానికి ముందుకు పరుగెడుతూంది.

రావు విడిచిన గాఢమైన నిట్టూర్పు రైలుకూతలో కలిసిపోయింది. ✲